తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట   యాద్రాద్రి భువనగిరి

www.janamsakshi.org

మంగళవారం
16 డిసెంబర్ 2025 | పేజీలు : 8



సూర్యాపేటలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన జయరాం గుడి తండా సర్పంచ్ బాణోతు వెంకన్న నాయక్, వార్డు సభ్యులు,నాయకులు, కార్యకర్తలు



## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన అనంతారం సర్పంచ్ పల్లెపాటి నాగరాణి

**భువనగిరి రూరల్, డిసెంబర్ 15(జనంసాక్షి)**
అనంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి పల్లెపాటి నాగరాణి రాజలింగం మరియు వార్డు మెంబెర్ లు మచ్చ రమేష్, విజయలక్ష్మి బాలకృష్ణ, ఎర్ర మమత శంకర్, పబ్బల స్వాతి నర్సింహా, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని క్యాంప్ ఆఫీస్ లో కలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కిర్ కొండల్ రెడ్డి, విఠల్ వెంకటేష్, ఎర్రమహేష్, మంద శివ, పల్లెపాటి చిన్న అంజయ్య, పల్లెపాటి జహంగీర్, శేఖర్, పల్లెపాటి రాంబాబు,రాజలింగం మచ్చ వసంత్, బండిరాల శివసాయి పాల్గొన్నారు.

## బలాన్ని నిరూపించుకున్న వామపక్షాలు

**కోదాడ,(జనంసాక్షి):** తెలంగాణలో రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కోదాడనియోజకవర్గ పరిధిలో వామపక్ష పార్టీలు తమ బలాన్ని నిరూపించుకున్నాయి.నిర్ణయించుకున్న గ్రామాలలో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి గెలిచారు. సిపిఎం అభ్యర్థులు మునగాల మండలంలో 5 , చిలుకూరు మండలంలో 1 స్థానంలో గెలుపొందారు. సిపిఐ అభ్యర్థులు చిలుకూరు మండలం 2, అనంతగిరి మండలంలో 1, కోదాడ మండలంలో 1 గెలుపొందారు. కొన్ని గ్రామాలలో వివిధ పార్టీలకు మద్దతిచ్చి గెలుపులో ప్రధాన పాత్ర పోషించాయి.

## నూతనకల్ మండల ఉప సర్పంచులు వీరే

**నూతనకల్ డిసెంబర్ 15(జనంసాక్షి):** మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీలలో మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగగా సర్పంచ్ ల తోపాటు ఉప సర్పంచ్ ల ను వార్డు మెంబర్ల మెజారిటీతో ఎన్నుకోవడం జరిగిందని ఎంపీడీవో సునీత సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. అలుగునూరు ఉపసర్పంచ్ గోరంట్ల వెంకన్న వార్డు 8, బక్క హేమల తండా నేనావత్ సురేందర్ వార్డు 3, బిక్కు మల్ల మద్దెల దనమ్మ వార్డు2, చిల్పకుంట్ల సామ సురేందర్ రెడ్డి వార్డు 5, దిర్శన పల్లి గంట నాగమణి వార్డు 6, కొత్త తండా భూక్య రమేష్ వార్డు 6, లింగంపల్లి కారింగుల శేఖర్ వార్డు 2, మాచనపల్లి బోల్క కొమరయ్య వార్డు 9, మిర్యాల వేల్పుల స్వరూప వార్డు3, నూతనకల్ నాగం సరిత వార్డు 11, పెద్ద నేమిల వల్లవల్ల నరేష్ వార్డ్2, సోమ్లా తండా రమావత్ జ్యోతి వార్డ్ 2, టీ క్యా తండ రమావత్ చిన్ని వార్డు1, తాళ్ల సింగారం మరికంటి అనసూయ వార్డు12, వెంకేపల్లి పాల్వాయి నాగయ్య వార్డు6, ఎడవెల్లి దిండుగాల భూలక్ష్మి వార్డు3, ఎర్ర పహాడ్ మంగళపల్లి నారాయణ వార్డు12.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు

అడుగడుగునా ప్రజలతో ఆత్మీయ పలకరింపు

ఆలంపల్లి నరసింహ, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

2లో



సూర్యాపేటలోని వైట్ హౌస్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన కెటి అన్నారం గ్రామ సర్పంచ్ కురెళ్ళ శరభాచారి

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

పసుపులేటి మధు, గుర్రంపోడు ఎస్సై



**గుర్రంపోడు డిసెంబర్ 15 (జనంసాక్షి)**
గుర్రంపోడు గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు కోరారు. ఎన్నికల నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లను డబ్బు, మద్యం ప్రలోభాలకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లను భయభ్రాంతు లకు గురిచేస్తే అభ్యర్థులపై చర్యలు తీసుకుంటా మన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది పట్ల అమర్యాదగా, దురుసుగా ప్రవర్తిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరించారు.

# ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

### జిల్లాలో 89.55శాతం పోలింగ్ నమోదు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి.రెండవ విడతలో భాగంగా జిల్లాలోని ఎనిమిది మండలాలలో జరిగిన ఎన్నికల్లో 89.55 శాతం పోలింగ్ నమోదయింది.జిల్లాలో రెండో విడతలో 181 గ్రామపంచాయతీలు, 1628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.ఇందులో 23 సర్పంచులు,339 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 158 సర్పంచులు,1287 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. జిల్లాలో ఉదయం 9 గంటల వరకు 25.18 శాతం, 11 గంటల వరకు 60.07 శాతం,ఒంటి గంట వరకు 86.78 శాతం నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు. ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించు కునే సదుపాయం కల్పించారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తంగా 89.55 శాతం పోలింగ్ నమోదు అయింది. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన అనంతగిరి మండలం లో 91.02శాతం, చిలుకూరు మండలంలో 88.99 శాతం, చివ్వెంల మండలంలో 91.99 శాతం, కోదాడ మండలంలో 89.04శాతం, మోతె మండలంలో 86.90శాతం, మునగాల మండలంలో 88.78శాతం,

మిగతా 2లో



# ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

నడిగూడెం మండలంలో 89.20 శాతం, పెన్ పహాడ్ మండలంలో 90.95శాతం పోలింగ్ నమోదైంది. మొదటి విడత ఎన్నికలు జరిగిన ఎనిమిది మండలాలలో మొత్తం 235137 మంది ఓటర్ల లో 210576 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 103143, మహిళలు 107428, ఇతరులు ఐదుగురు ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పట్టిష్టమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటేయడానికి పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు.పెద్ద ఎత్తున సొంతూళ్లకు తరలివచ్చారు.మొత్తం మూడు దశల్లో జరగనున్న గ్రామపంచాయతీ



ఎన్నికలు మొదటి,రెండవ విడత పూర్తి కాగా, మిగిలిన చివరి విడత ఈ నెల 17న ఎన్నికలు జరగనున్నాయి. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ ఎన్నికలు జరిగే మండలాల్లోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.



## మాజీ మంత్రి హరీష్ రావును సన్మానించిన యరగండ్లపల్లి సర్పంచ్ సంతోష్ యాదవ్

**మర్రిగూడ, డిసెంబర్ 15 (జనంసాక్షి)**

మాజీ మంత్రి హరీష్ రావును సన్మానించిన సర్పంచ్ సంతోష్ యాదవ్.మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచులను హరీష్ రావు శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నూతన సర్పంచులకు, వార్డు సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మర్రిగూడ మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, సర్పంచులు రొక్కం భాస్కర్ రెడ్డి, కమ్మ చిచ్చు వెంకటేష్, ఆంబోతు తులసీరామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాండ్య నాయక్ తండా అభివృద్ధికి కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దివ్యాంగులకు పెద్దపీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి అన్నారు.సోమవారం చివ్వెంల మండలం పాండ్య నాయక్ తండ గ్రామానికి చెందిన ధరావత్ భద్రమ్మ హనుమ నాయక్ ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 546 మెజార్టీతో గెలుపొందిన వారిని ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు.అభివృద్ధికే పాండ్యనాయక్ తండా ప్రజలు పట్టం కట్టారన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను అభినందించారు. దివ్యాంగుడైన ధరావత్ రాములు ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న నాయక్, ధరావత్ లచ్చు, మంగమ్మ, మల్సూర్, నాగేశ్వరావు, వీరన్న, మాజీ వార్డు మెంబర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లింగగిరిలో త్రిముఖ పోటీ హోరాహోరీ

**యువత రాజకీయాల్లోకి రావాలి**

**మేధావులు - విద్యావంతులకు నిలయం లింగగిరి**

**అన్ని వార్డుల్లో మౌలిక- వసతుల కల్పనకు కృషి**

**ప్రభుత్వ,సహకారంతో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు- పెన్షన్లు మంజూరు చేయిస్తాం**

**నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం**

**గ్రామాభివృద్దే మా ధ్యేయం : స్వతంత్ర సర్పంచి అభ్యర్థిని కామళ్ళ దానమ్మ**



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మేధావులు, విద్యావంతులు, గ్రామ ప్రజల ఆదరించి సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని మండలంలోని లింగగిరి గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిని కామళ్ళదానమ్మ అన్నారు. సోమవారం గ్రామంలోని ప్రజలు,యువకులు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉంటూ,అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ళు మంజూరు చేయిస్తానని, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని, గ్రామంలో శాంతియుత వాతావరణం కల్పిస్తాన్నారు. సర్పంచి గుర్తు కత్తెర కు,స్వతంత్ర అభ్యర్థుల స్టూలు, గ్యాస్ పొయ్యి, గౌను గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కర్నాటి అంజరెడ్డి,ఈడ్పుగంటి వెంకటేశ్వరరావు, వల్లభనేని విజయలక్ష్మి, వల్లభనేని వెంకటరావు, వల్లభనేని రాంబాబు, ఎలకరాజుల సైదులు, షేక్ చాంద్ పాషా, షేక్ జానీపాషా, శీలం చిరంజీవి, తుమ్మకొమ్ము కోటేష్, శీలం కాంతయ్య, పల్లె ఆనందరావు, కామళ్ళ పృథ్వీరాజ్, కామళ్ళ జానీ, షేక్ మదార్ సాహెబ్,తురక కోటయ్య, గ్రామ ప్రజలు,యువకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో గుమ్మడవల్లి గ్రామ ముద్దుబిడ్డ, గ్రామ ప్రజలందరి ఆత్మీయ, అభిమాన నేత దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల చివరి రోజు ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఆత్మీయ నాయకుల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచార సందర్భంగా గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ మీ అందరికీ అండగా నేనున్నానంటూ భరోసాను కల్పిస్తూ దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ప్రచార యాత్రను హోరెత్తించారు. చివరి రోజు ఎన్నికల ప్రచారం విజయ యాత్రగా దిగ్విజయంగా సాగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచు, వార్డు అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపిస్తేనే గ్రామంలో మరింత అభివృద్ధి సాధ్యమని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. సోమవారం గుమ్మడవల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే తప్పకుండా కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించుకోవాలని రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని దానిలో ముఖ్యంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, యువకులకు వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలతో పాటు అనేక పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. రెండో విడతలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు రాని వారెవరైనా ఉంటే వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా సహకరిస్తానన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎవరికైనా గ్రామంలో సమస్యలు ఉంటే నేరుగా కలిసి చెప్పుకోవచ్చు అన్నారు. గెలిచిన అభ్యర్థులు గ్రామ అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల సమక్షంలోనే నిలదీస్తానన్నారు. గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి తోపాటు అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చనబోయిన యాదయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య, బోడ యాదయ్య, ఆదిరాల రమేష్, సర్పంచ్ అభ్యర్థి ఆదిరాల సుమలత రమేష్ కుమార్, వార్డు అభ్యర్థులు బచ్చనబోయిన శ్రీనివాస్, బక్కతట్ల మల్లికార్జున్, కొండమీది లక్ష్మి శంకర్, గుంటోజు చందన రామాచారి, బొడ్డుపల్లి నిరంజన్, షేక్ జహంగీర్, ఆదిరాల శ్రీదేవి శ్రీనివాస్, మారం వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి అనిత యాదగిరి, జింక పెద్దిరాజు, పంగ యాదయ్య, నరసింహ, షేక్ ఫయాజ్, నాగరాజు, కొండల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలే నా బలం.. ప్రజల వద్దకే పాలన

## ఆదరించారు అభివృద్ధి చేస్తా : వేముల నరేష్



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 15 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలపరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో సోమవారం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు వేముల నరేష్ 1 వ వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొంది సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వేముల నరేష్ మాట్లాడుతూ ప్రజలే నా బలం ప్రజల వద్దకె పాలన అంటూ గ్రామ అభివృద్ధి కోసం నాకు ఒక అవకాశం కల్పించారు ప్రతి సమస్యను గ్రామంలోని గ్రామస్తుల సమక్షంలో అభివృద్ధి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉన్న గ్రామాభివృద్ధికి నిధులు తెస్తానని గ్రామం లో సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలు నామీద దయ ఉంచి మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను గెలిపించినందుకు ఓటరు మహాశయులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు . మండల యువజన అధ్యక్షులు గా మండల ప్రజలు అవకాశం ఇచ్చారు అని వెంటనే గ్రామ వార్డు నెంబర్ గా అవకాశం ఇచ్చారు.వార్డు మెంబర్ గా విజయం సాధించడంతో గ్రామ ప్రజలు పూలవర్షం కురిపించారు అంతేకాకుండా అతి చిన్న వయస్సులోనే ఉప సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించడం చాల సంతోషంగా వుందని అన్నారు ఈ కార్యక్రమంలో వేముల రమణ సర్పంచ్ సున్నం నాగభూషణం వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**గుండాల, డిసెంబరు 15 (జనంసాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గుండాలలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాంకుడోత్ బికోజి ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సవ్యంగా అందాలంటే ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బికోజీ నీ గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల ప్రభుత్వం గా ఉందని,ప్రజలందరూ దీన్ని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.గుండాల లో అత్యధిక మెజార్టీతో గెలిపించాని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఖదీర్, ధార అశోక్,మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి గ్రామంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. మహిళలు హారతులతో ఆమె ప్రచారానికి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారం ఇంకా మూడేళ్లు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో నీతి నిజాయితీతో చదువుకున్న యువత యువ నాయకత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. యువత గ్రామ అభివృద్ధికి కృషి చేసినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో యువతకు, గ్రామ ప్రజలకు అభివృద్ధి పరంగా అన్ని సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గ్రామ ప్రజలందరూ సమిష్టి నిర్ణయంతో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచు, వార్డు అభ్యర్థులు, యువత గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# మువ్వాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట డిసెంబర్ 15 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం జమీందార్ బంజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన నాగభూషణం అక్కినేపల్లి వార్డు మెంబర్ ఆళ్ల పండు TGIDC చైర్మన్ మువ్వా నీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా TGIDC చైర్మన్ మువ్వా విజయబాబు సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేసి గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అనుక్షణం ప్రజలతో మమేకమై గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు సాయిల నర్సి,దమ్మపేట INTUC అధ్యక్షులు రొయ్యల కుమార్, INTUC ఉపాధ్యక్షులు చింతల చెరువు వెంకటేశ్వర రావు, మందలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల కృష్ణ రావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా,జారే అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా అఖిలపక్షం అభ్యర్థి లాకవత్ లక్ష్మీ



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 15 ( జనంసాక్షి )**
సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ద్విముఖ పోటీ నెల కొంది. సర్పంచ్ పీఠం ఎవరికి దక్కేను. అధికార పార్టీకి అఖి లపక్షానిక అంటూ గ్రామంలో ఉత్కంఠత నెలకొంది. ఇదిలా ఉంటే అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువైపు అనేది మరొక ప్రశ్నగా మిగిలిపోయింది. వివరాలకు వెళితే అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల పోరులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థి పోటీలో ఉండగా, మండల పార్టీ నాయకులలో సమ న్వయం లేకపోవడం వలన ఒకే వర్గానికి చెందిన నాయ కులు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బోడా పద్మను బరిలో ఉంచి ఒంటరి పోరాటం చేయవలసి వచ్చింది. ఆదివారం జరిగిన ఎన్నికల పక్రియలో భాగంగా ఫలితాలు విడుదల అయ్యాయి. అఖిలపక్షం బలపరిచిన లకావత్ లక్ష్మీ తన ప్రత్యర్థి బోడా పద్మపై 789 ఓట్ల మెజార్టితో విజయం సాధించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, నాయకులకు,యువతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆధ్యాత్మిక విద్యావేత్త మారగాని శ్రీనివాసరావు సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి తన వంతు సేవలందిస్తానని తెలిపారు.

# నరేశ్ కుటుంబాన్ని అండగా ఉంటా

## ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ డిసెంబర్ 15 (జనంసాక్షి)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నారాయణపురం గ్రామానికి చెందిన వీరమల్ల నరేశ్ కుటుంబాన్ని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్,భాస్కర్ సోమవారం సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# నూతన సర్పంచ్ లు వీరే

**కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 9, స్వతంత్ర అభ్యర్థి 1 గెలుపు**

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 15 (జనం సాక్షి):**
పోచంపల్లి మండలంలోని మొత్తం 21 గ్రామపంచాయతీలకు నిర్వహించిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 26,921 మంది ఓటర్లు ఉండగా, 25,066 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 93.11 శాతం ఓటింగ్ నమోదైంది. మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ 11 గ్రామపంచాయతీలను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ పార్టీ 9 గ్రామపంచాయతీలలో విజయం సాధించింది. ఒక గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. శివారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన సర్పంచుల వివరాలు జలాల్పూర్ గ్రామం శాపాక లింగస్వామి, భీమన పల్లి గ్రామం కర్నాటి వరలక్ష్మి, దంతూర్ గ్రామం సువర్ణ, ధర్మారెడ్డిపల్లి గ్రామం సామ రవీందర్ రెడ్డి, దేశ్‌ముఖి గ్రామం దుర్గం జంగయ్య, దోతిగూడెం గ్రామం యట జంగయ్య, గౌస్‌కొండ గ్రామం మునుకుంట్ల నరేష్, ఇంద్రియాల గ్రామం దిరావత్ వెంకటేశ్, జగత్‌పల్లి గ్రామం ఇట్టమోని గీతా మహేష్, జీబ్లక్‌పల్లి గ్రామం ఆర్ల కావ్య, జూలూర్ గ్రామం కాసుల అంజయ్య, కనుముకుల గ్రామం చుక్క శోభ, కాప్రాయిపల్లి గ్రామం రాగీరు నర్మదా, మెహర్‌నగర్ గ్రామం సిలివేరు లక్ష్మయ్య,, పెద్దగూడెం గ్రామం పక్కిరు లత, పెద్దరావులపల్లి గ్రామం మోటే బాలకృష్ణ, పిల్లాయిపల్లి గ్రామం పెరుమాండ్ల మహాలక్ష్మి, శివారెడ్డిగూడెం గ్రామం బొక్క మల్లారెడ్డి, వంకమామిడి గ్రామం మచ్చ శ్రీనివాస్, రామలింగంపల్లి గ్రామం మండల రేణమ్మ,అంతమ్మగూడెం గ్రామం గుమ్మి జంగారెడ్డి మొత్తంగా పోచంపల్లి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, విజయవంతంగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

# శక్తి వంచన లేకుండా గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా

## పంతంగి బిజెపి సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిరా సంజీవ



**చౌటుప్పల్ డిసెంబర్ 15(జనంసాక్షి)**
సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని పంతంగి గ్రామ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిర సంజీవ అన్నారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపటమన్నారు. ఎస్సీ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణంకు రూ. 4.50 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేశామన్నారు. అంగన్ వాడి భవనం ఏర్పాటు,గ్రామంలో మెరుగైన పారిశుద్ధ్యం కోసం అండర్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు నిర్మాణం,ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఉపకేంద్రం,కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్,కరోనా సమయంలో ప్రజలకు అప్రమత్తం చేస్తూ, అవగాహన కల్పిస్తూ నిత్యావసర సరుకుల పంపిణీ చేశామన్నారు. అర్హులైన పేదలకు సకాలంలో పెన్షన్లు ఇప్పించమని తెలిపారు.సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే మరింత నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గెలిచిన వెంటనే గ్రామంలో భద్రత కోసం సీసీ కెమెరాలను పునరుద్ధరిస్తానని తెలిపారు.కృష్ణ నీటి సరఫరా లేని వాడలకు పూర్తిస్థాయిలో సరఫరా, రైతుల కోసం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి భీమా సౌకర్యం,పంతంగి హైవే స్టేజ్ వద్ద చిరు వాహనాలకు, పశువులు, గొర్రెలు దాటడానికి వీలుగా చిన్నపాటి అండర్ పాస్ దారిని నిర్మించేందుకు కృషి, మహిళల కోసం శాశ్వత కుట్టు శిక్షణ కేంద్రం,యువకులకు అనువైన చోట ఓపెన్ జిమ్, శాశ్వతమైన క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామన్నారు.సీఎస్ఆర్ నిధులొచే నిర్మించిన వాటర్ ట్యాంకుకి కృష్ణ వాటర్ కనెక్షన్,వాటర్ ఫిల్టర్ ఏర్పాటు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి నా వంతుగా శాయా శక్తుల కృషి చేస్తాన్నారు.మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి చివరి రోజు ఎన్నికల ప్రచారంలో హోరెత్తించారు. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ఆప్యాయత అనురాగం అభిమానంతో పలకరిస్తూ టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు ప్రచారంలో భాగంగా 4వ వార్డు శివజ్యోతి నగర్ లో పర్యటించారు. సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి ప్రచారానికి శివజ్యోతి నగర్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శివజ్యోతి నగర్ ప్రజలు పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థికి కరచాలనం చేస్తూ ఆయన ప్రచారానికి ఘనంగా స్వాగతం పలికారు. శివజ్యోతి నగర్ పుర ప్రముఖులు, అందరూ అభిమానంగా ఆరాధించే బంగారు జయలక్ష్మి సూర్యప్రకాష్ దంపతులు సర్పంచ్ అభ్యర్థికి శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. అనంతరం శివజ్యోతి నగర్ ఉన్న సమస్యలను వివరించి సర్పంచుగా గెలిచిన వెంటనే 4వ వార్డు, శివజ్యోతి నగర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి గెలిచిన వెంటనే 4వ వార్డు ప్రజల సమస్యలను నెరవేస్తానని హామీ ఇచ్చారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో

# జిల్లాలో నిషేధాజ్ఞలు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

[illegible]:
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉన్నాయని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా శాంతికి, ప్రశాంతతకు లేదా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అడ్డంకి, అసౌకర్యం, అల్లర్లు, ఘర్షణ కలిగించే అవకాశం ఉన్న వాటిని నివారించడానికి ఈ నిషేధ ఆజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. అందువల్ల జిల్లాలో అటువంటి అవాంతరాలు, ఆందోళనలు లేదా చట్టవిరుద్ధమైన సమావేశాలను నివారించడానికి దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.ఈ నిషేదాజ్ఞల ప్రకారం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ సమావేశాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు, ర్యాలీలు, మోర్చా రాజకీయ సమావేశం కొరకు, సంబంధిత సమర్థ అధికారి నుండి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఎవరూ నిర్వహించకూడదని తెలిపారు.ఈ నిషేధాలు గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయని, పురపాలక ప్రాంతాలకు వర్తించవని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాలలో లౌడ్ స్పీకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లు, క్రాఫ్టింగ్స్, కరపత్రాలు, హ్యాండ్‌బిల్స్, ప్రచార సాహిత్యం వాడకం అధికార యంత్రాంగం ద్వారా ప్రత్యేకంగా రాతపూర్వకంగా అనుమతించబడితే తప్ప నిషేధంలో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా సున్నిత ప్రాంతాలలో ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, అధిక ఉద్రిక్తత గల ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం కొరకు వాహనాల కదలిక నియంత్రించబడుతుందని, ఏ వ్యక్తి తన వద్ద ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఈ ఉత్తర్వు అమలులో ఉన్న కాలంలో బహిరంగ ప్రదేశాలలో తీసుకొని వెళ్లకూడదని తెలిపారు.

# ప్రతి బిడ్డ ఒక వజ్రంలా

## భరోసా ఎస్ఐ షాహినా పిలుపు

ఖమ్మం (జనంసాక్షి)
ప్రతి ఆడపిల్ల చక్కగా చదువుకొని లక్ష్యాన్ని సాధించి సమాజాల్లో గుర్తింపు పొంది వజ్రంలా మెరవాలని భరోసా ఎస్సై షాహినా పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్ది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక శాంతినగర్ నందుగల అల్లూరి శ్రీరామరాజు ప్రభుత్వ కళాశాల నందు బాలికలకు లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ.. కిశోర వయసు మన జీవితంలో ఎంతో ముఖ్యమైన దశ. ఈ సమయంలోనే మన కలలు, లక్ష్యాలు రూపుదిద్దుకుంటాయి. మీరు బలమైనవారు. ప్రతిభావంతులు, అపారమైన శక్తి మీలో ఉంది. మీపై మీరు నమ్మకం ఉంచితే ఏదైనా సాధించగలరని అన్నారు. సమాజం చెప్పే పరిమితులను భయపడకండి. విద్యను మీ ఆయుధంగా మార్చుకోండి. కష్టాలు వచ్చినప్పుడు వెనక్కి తగ్గకుండా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగండి. ప్రతి అమ్మాయి ఒక వెలుగు దీపంలాంటిది, ఆ వెలుగు మీ జీవితానికే కాదు, సమాజానికీ మార్గదర్శకం అని స్ఫూర్తినింపారు. కొన్నిసార్లు సమాజం అమ్మాయిలకు కొన్ని పరిమితులు విధిస్తుంది. కానీ ఆ పరిమితులను దాటి ముందుకు వెళ్లే శక్తి మీలో ఉంది. పొరపాట్లు చేస్తే భయపడకండి. వాటినుంచి నేర్చుకుని



మరింత బలంగా ఎదగండి. విజయం ఒక్కరోజులో రాదు, కానీ నిరంతర ప్రయత్నం తప్పకుండా ఫలిస్తుంది. మీరు ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది, సమాజం ఎదుగుతుంది, దేశం ఎదుగుతుంది అని హితవు పలికారు. బాలికలకు నిరంతరం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి షీ టీమ్స్ భరోసా పోలీస్ యంత్రాంగం నిరంతరం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ న్నమని తెలిపారు. మరో అతిథి డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. లైంగిక, పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అంటే ఇది ప్రతి వ్యక్తికి సంబంధించిన, ముఖ్యంగా యువతీ యువకులకు ఎంతో అవసరమైన అంశం అని అన్నారు. లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం అనేది అవమానపడాల్సిన విషయం కాదు, దాచాల్సిన విషయం కాదు. ఇది మన శరీరానికి, మన భవిష్యత్తుకు, మన గౌరవానికి సంబంధించిన మౌలిక హక్కు. ప్రతి వ్యక్తికి తన శరీరంపై నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. ఏవైనా అనుమానాలు అపోహలు ఉంటే దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని కోరారు. స్కోప్ ఆర్ది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక మాధ్యమాల ప్రభావం పిల్లలపై చాలా ఎక్కువగా ఉంది అని, ఇది రోజురోజుకీ పెరుగుతుందని దానిని తగ్గించడానికి బాలలను రక్షించి వారి భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించడానికి నిత్యం శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిల్లల భద్రత కేవలం చట్టాలదే కాదు, మనందరి సామాజిక బాధ్యతగా చూడాలని కోరారు. బాలల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్ది కోఆర్డినేటర్ కే సుజాత, డిఎంఅండ్ హెచ్ఓ శాఖ బాధ్యులు ఖాదర్ బి, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు మాధవి, నాగమణి, మ్యారి, మదీనా, విద్యార్థులు పాల్గొన్నారు.



### గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



**కల్లూరు డిసెంబర్ 15(జనంసాక్షి)**
గ్రామాలలో శాశ్వత అభివృద్ధి జరగాలంటే సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరుమండలంలో గోకవరం, ముగ్గు వెంకటాపురం, రఘునాథ గూడెం, చిన్న కోరుకొండి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామాల్లో పురవీధుల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు ప్రజలు భారీగా తరలివచ్చి డాక్టర్ మట్టా దయానందుకు అపూర్వ స్వాగతం పలికారు . ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్ షోలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు ఒక్కరోజు ఇచ్చే మందు డబ్బుల కోసం ఓట్లు అమ్ముకుంటే గ్రామాల్లో శాశ్వత అభివృద్ధి కుంటుపడుతుందని ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేయగల సత్తా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది గ్రామాలలో మరింత అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిందేనని స్పష్టం చేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మించి గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రజల్లో భరోసా కల్పించారు. ముగ్గు వెంకటాపురం పంచాయతీ జనరల్ అయినప్పటికీ బీసీ బిడ్డకు అవకాశం కల్పించాలని లక్ష్యంతోబీసీ సామాజిక వర్గానికి చెందిన రావి పద్మజా ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు ప్రజలు ఐక్యంగా సర్పంచ్ అభ్యర్థి పద్మజాను బ్యాట్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పంచాయతీ సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు గుగులోతు నాగరాజు, రావి పద్మజ,, బూదాటి గీతా,, తదితరులతో పాటు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ అత్తులూరి రంగారెడ్డి, పసుమర్తి చందర్రావు , భాగం ప్రభాకర్ చౌదరి బొల్లం రామారావు, ఆళ్లకుంట నరసింహారావు, గుమ్మడి రామారావు,కుక్క రానా,, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,బూదాటి నారపరెడ్డి, బొల్లె పోగు రవికుమార్ రావి పాపారావు కల్లేపల్లి రమేష్ చింతకాయల పుల్లారావు పిట్టల విశ్వనాథం, సరోజన రావు కల్లేపల్లి ఆనందరావు, ముని సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## 19వ తారీకు నుండి నిరవధిక సమ్మె

**కల్లూరు డిసెంబర్ 15(జనంసాక్షి)**
గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగుల జీతాలను 18వ తారీకు వరకు చెల్లించిన యెడల ఈనెల 19వ తారీఖు నుండి నెరవధిక సమ్మె చేయనున్నట్లు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడించారు. ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారంనిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ 27 మే 2025వ తేదీన మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కల్లూరు తో పాటు మరో ఏడు గ్రామాల్లో చేర్చుకొని మున్సిపాలిటీగా ఏర్పడిందన్నారు. వేతనాలు చెల్లించకపోతే సమ్మెకు వెళుతున్నట్లు నోటీసును డిసెంబర్ రెండవ తేదీనే మున్సిపల్ కమిషనర్ కు అందించడం జరిగిందన్నారు , ఈనెల 10వ తేదీన తాసిల్దార్ దృష్టి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. అధికారులు స్పందించి జీతాల విడుదల చేయడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులువేము రాంబాబు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ వజీర్ మియాలి, ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్న కంభంపాటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### వెల్లి విరిసిన భక్తి సామరస్యం



**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్వామియే శరణమయ్యప్ప... స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో చైతన్య నగర్ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఖమ్మం లోని బైపాస్ రోడ్డులో ఉన్న చైతన్య నగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి హుండాయ్ షోరూం యాజమాన్యం పదునెట్టెంబడి పంచ లోహాలతో కేరళ శిల్పులతో తయారు చేయించిన సుమారు రూ. 8.50 లక్షల విలువ చేసే వెండి తొడుగును ఆలయం చైర్మన్ మేకల హనుమంతరావు సమక్షంలో ఆలయానికి అంకితమిచ్చారు. తొలి పడిపూజను గురు స్వామి దేవ భక్తుని కిషోర్ బాబు - విజయ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వాముల భక్తి పాటలు, శరణు ఘోషల నడుమ ఆ ప్రాంతమంతా భక్తి సామరస్యంతో వెల్లి విరిసింది. అనంతరం ఆలయంలో గణపతి హెూమం, గుడిసేవ, అభిషేకం, సాయంత్రం పుష్పాభిషేకం, కనకాభిషేకం చేశారు. మధ్యాహ్నం సుమారు 600 మంది స్వాములకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు అట్లూరి మధు, పుల్లం రాజు , సరిపుడి నాగేశ్వరరావు, ఆలస్యం నారాయణరావు, జంగా నవీన్, వేల్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీ నగర్ తండా అభివృద్ధికి కృషి



**సూర్యాపేట(జనంసాక్షి):**
ఎంజీ నగర్ తండా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ గాస్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన రత్నావత్ ప్రమీల నాగరాజు అన్నారు.తమను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఎంజీ నగర్ తండాలో బొడ్రాయి నిర్మాణం, గ్రామపంచాయతీ భవనం, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, నూతన కమ్యూనిటీ హాల్, వీధిలైట్లు ఏర్పాటుతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## పాఠశాలలను రాష్ట్ర బృందం పరిశీలన..




**బూర్గంపహాడ్ డిసెంబర్ 15 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లోని ఉన్నత, ప్రాథమిక, ఎంపీపీ ఎస్, పేపర్ బోర్డు పాఠశాలలను స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ పురస్కార్ రాష్ట్ర బృందం పరిశీలించారు. మండలంలోని మోరంపల్లి బంజర ఉన్నత పాఠశాల, అంజనాపురం ప్రాథమిక పాఠశాల, బుడ్డగూడెం ఎంపీపీ ఎస్ పాఠశాల, పేపర్ కర్మాగారం పాఠశాల లను రాష్ట్ర బృందం పరిశీలించారు. పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు త్రాగునీరు, ఆట స్థలం, పాఠశాల ఆవరణ పరిశుభ్రత, విద్యాబోధన, విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజన సదుపాయాలను అడిగి తెలుసుకుని, వంటశాల ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, మండల ఎం ఐ ఎస్ కిషన్, సిఆర్ పి లు శ్రీను, నరేష్ లు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో
# 85.73% పోలింగ్..

**దమ్మపేట డిసెంబర్ 15 (జనంసాక్షి):**
దమ్మపేట మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.దమ్మపేట మండలంలో 85.73% పోలింగ్ నమోదయింది. ఫలితాల్లో హస్తం హవా కొనసాగింది.కాంగ్రెస్ 23 స్థానాలు,బిఆర్ఎస్ ఏడు స్థానాలు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఒక స్థానానికి పరిమితమయ్యాయి.ఈ క్రమంలో మండల వ్యాప్తంగా దమ్మపేట మండల సర్పంచ్ అభ్యర్థుల జాబితా ఈ విధంగా ఉంది.రమేష్,అల్లిపల్లి (కాంగ్రెస్),బేతు లక్ష్మి, మొద్దులగూడెం (కాంగ్రెస్), రాజిరెడ్డి,పూసుకుంట(కాంగ్రెస్),స్వాతి,తాటి సుబ్బన్న గూడెం (బిఆర్ఎస్), నాగభూషణం, జమేదార్ బంజర్(కాంగ్రెస్), అప్పారావు, లింగాలపల్లి(ప్రజాపంతా), రాజశేఖర్,మొండివర (కాంగ్రెస్), అర్జున్ రావు,పట్వారి గూడెం(కాంగ్రెస్), గురుమూర్తి, అంకంపాలెం(కాంగ్రెస్), వెంకటేష్,గణేష్ పాడు(బిఆర్ఎస్), రంగమ్మ, సీతారాంపురం (కాంగ్రెస్), వీరప్ప, గండుగులపల్లి (కాంగ్రెస్), సుశీల,పార్కల గండ ి(బిఆర్ఎస్),అనిత,గున్నే పల్లి(బిఆర్ఎస్), రమాదేవి, దమ్మపేట (కాంగ్రెస్), కురసం లక్ష్మి, బాలరాజు గూడెం (కాంగ్రెస్), జానకిరామ్, జగ్గారం (కాంగ్రెస్),శ్రీనివాస్ రావు, మందలపల్లి (కాంగ్రెస్), వెంకటేశ్వరరావు, మారప్పగూడెం (కాంగ్రెస్), రుక్మిణి,మల్కారం (కాంగ్రెస్), సత్యవతి, కొమ్ముగూడెం (బిఆర్ఎస్), రాధా కుమారి, ముష్టిబండ(కాంగ్రెస్),రమాదేవి, నాచారం (కాంగ్రెస్),రాందాస్,పెద్ద గొల్లగూడెం (బిఆర్ఎస్), ధనలక్ష్మి, రాచూరుపల్లి (కాంగ్రెస్), నరసింహారావు, అకినేపల్లి (కాంగ్రెస్), సులోచన రాణి, శ్రీరాంపురం (కాంగ్రెస్), లక్ష్మీదేవి,తొట్టి పంపు (కాంగ్రెస్),సున్నం జయమ్మ, వడ్లగూడెం(కాంగ్రెస్), శ్రీనివాసరావు, నాగుపల్లి(కాంగ్రెస్),వరలక్ష్మి, ఆర్లపెంట (కాంగ్రెస్).

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి
- నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్రవ్యాప్త పోరాటం
- సమస్యల సాధన కోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం
- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య
- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక






ఖమ్మం, డిసెంబర్ 15, (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని, జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యు లుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన జర్నలిస్టులకు కూడా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

# చేనేత కార్మికులకు చేయూతనిస్తా

- ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తామని హామీ
- ఇ ఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్



చౌటుప్పల్ డిసెంబర్ 15 (జనంసాక్షి) చేనేత కార్మికుల ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించేందుకు, నేతన్నలకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఇ ఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్ తెలిపారు. మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలోని చేనేత సహకార సంఘమును సోమవారం సందర్శించారు. చేనేత కార్మికులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత సహకార సంఘంలో కార్మికులు నేస్తున్న వస్త్రాలను, వారి పనితీరును, నైపుణ్యాన్ని తిలకించారు. నేతన్నలు అత్యంత కళాత్మకంగా, నాణ్యంగా తయారు చేస్తున్న చేనేత వస్త్రాల వైవిధ్యాన్ని చూసి ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారుల ప్రతిభకు పూర్తి చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచ మార్కెట్‌ను ఆకర్షించే సత్తా ఈ వస్త్రాలకు ఉంది. కానీ, సరైన మార్కెటింగ్ లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వివిధ ప్రధాన పట్టణాలు, నగరాలలో ప్రత్యేక ఎగ్జిబిషన్లు, విక్రయశాలలు ఏర్పాటు చేసి, ఇక్కడి చేనేత వస్త్రములను నేరుగా వినియోగదారులకు విక్రయించే ఏర్పాట్లు చేస్తానని కార్మికులకు భరోసా ఇచ్చారు. దీని ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లాభాలు నేరుగా కార్మికులకు చెందుతాయని వివరించారు.



## ఓటు హక్కును బాధ్యతాయుతంగా

# వినియోగించుకోవాలి

## ఇఎల్‌వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్






చౌటుప్పల్ డిసెంబర్ 15(జనంసాక్షి) ఓటు హక్కును సక్రమంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఇ ఎల్ వి ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సందర్భంగా మునుగోడు నియోజకవర్గం లో సోమవారం పలు గ్రామాలను సందర్శించారు. ప్రజలతో యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన ఆయుధం. మన అభివృద్ధికి పాటుపడే నిజాయితీపరులైన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. మన అభివృద్ధికి పాటుపడే, నిస్వార్థ సేవ చేసే నిజాయితీపరులైన అభ్యర్థులను ఎన్నుకోవాలని తెలిపారు. యువతరం ఓటింగ్ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాలని, వంద శాతం ఓటింగ్ జరిగేలా చొరవ చూపాలని కోరారు. "మన అభివృద్ధికి పాటుపడే, నిస్వార్థ సేవ చేసే నిజాయితీపరులైన అభ్యర్థులను ఎన్నుకోవాలి. ఓటు వేయకపోవడం లేదా దానిని నిర్లక్ష్యం చేయడం అంటే, మన భవిష్యత్తును మరొకరి చేతుల్లో పెట్టినట్లే," అని భాస్కర్ స్పష్టం చేశారు. ఓటు వేసే ముందు ప్రతి పౌరుడు అభ్యర్థి గత చరిత్ర, నిస్వార్థ సేవ చేయాలనే తపనను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సరైన నాయకుడిని ఎన్నుకోవడం ద్వారానే గ్రామ స్థాయిలో విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

# రైల్వే మూడో లైన్ భూ నిర్వాసితుల పరిహారంలో గోల్ మాల్..!

○మధిర లో రాయల్ లాడ్జి భవనంలో నలుగులు వాటాదారులు కానీ ముగ్గురికే పరిహారం.. ఒకరికి అన్యాయం..! ○రూ.68 లక్షల నష్టపరిహారంలో అధికారుల చేతివాటం ఎంత..! ○అధికారులు కావాలనే ముగ్గురికి పరిహారం ఇచ్చి ఒకరిని విస్మరించారా..! ○అధికారుల చుట్టూ తిరుగుతున్న అందని పరిహారం.. ○సర్వే చేసిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న వైనం..○రాయల్ లాడ్జి భవనం కూల్చివేయాలంటూ అధికారులు నోటీసులు.. ○ఆవేదనతో భర్త గుండెపోటుతో మృతి..○ తల్లి కొడుకులు న్యాయం కోసం పోరాటం..

**మధిర, డిసెంబర్ 15 (జనంసాక్షి):**
మధిర పట్టణంలోని రైల్వే మూడవ లైన్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సర్వేలో 12-418,12-417/1 ఇంటి నెంబర్లు కలిగిన భవనానికి అధికారులు సర్వే చేసి రూ.68 లక్షలు నష్టపరిహారం కింద చెల్లించగా నలుగురు వాటాదారులకు రావాల్సిన పరిహారం కేవలం ముగ్గురికి మాత్రమే అందించిన వైనం మధిర మున్సిపాలిటీలో వెలుగు చూసింది. గత కొంతకాలంగా రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల్లో భూనిర్వాసితులకు రైల్వే శాఖ ఇచ్చిన పరిహారంలో నలుగురికి అందాల్సిన పరిహారం కేవలం ఇంటి నెంబర్లు మార్పు చేసి ముగ్గురే పొందారు. మొత్తం రాయల్ లాడ్జి భవన్ స్థలం 190 గజాలు ఉండగా ఇందులో 63 గజాలు రైల్వే శాఖ తీసుకోగా దానికి పరిహారం 63 గజాలకు గాను రూ. 31 లక్షలు పరిహారం ఇచ్చారు. ఇదే సర్వే నెంబర్లు లో రాయల్ లాడ్జ్ పేరుతో ఉన్న భవనంలో చింతల ప్రసాదు, చింతల గోపాల్, చింతల శ్రీను బిళ్ళ కంటి నాగేశ్వరావు వాటాదాలుగా రిజిస్ట్రేషన్ పొంది ఉన్నారు. కాగా 190 గజాల్లోని 63 గజాలు పోగా 127 గజాల్లో ఉన్న భవనం కూల్చివేతకు కూడా రూ.68 లక్షలు రైల్వే శాఖ నష్టపరిహారం అందించారు. అయితే ఈ నష్టపరిహారం లోని 21 గజాలు రెండు గదులు రిజిస్ట్రేషన్ కలిగిన నాలుగో వాటా దారుడు బిల్ల కంటి నాగేశ్వరావు కు రూ.68 లక్షల్లో 21 గజాలకు నష్టపరిహారం రావాల్సి ఉండగా సంబంధిత అధికారులు నాలుగో వాటాదారుడైన నాగేశ్వరరావు ఇవ్వకుండా కేవలం ముగ్గురికి ఇచ్చారు. ఈ విషయంపై నాలుగో వాటాదారులమైన మాకు అన్యాయం జరిగిందని అనేక సార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో ఆవేదన చెంది గుండె పోటుతో ఇటీవల కాలంలో నా భర్త నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందారని భార్య లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తదనంతరం నాగేశ్వరావు భార్య లక్ష్మి కొడుకు వెంకటేశ్వర్లు అధికారులకు న్యాయం చేయండి మాకు నష్టపరిహారం అందించండి అని అధికారులను వేడుకున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నష్టపరిహారం విషయంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు కన్నీటి పర్యంతం చెందుతున్నారు. ఈ విషయంపై ఆర్డీవో, హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయగా వారు క్రింది స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు సర్వే చేసి వాస్తవాలను ఉన్నతాధికాలు చెప్పడంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు తెలిపారు. 21 గజాలకు రిజిస్ట్రేషన్ చేసుకొని గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీకి ఇంటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ నష్టపరిహారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యానికి కారణం రూ. 68 లక్షల లో అధికారులు చేతివాటం చూపించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు వాటాదారుల్లో ఒక వాటా దారుడు




న్యాయవాది కావడంతో అతనికి భయపడి నష్టపరిహారం నలుగురికి చెందాల్సి ఉండగా ముగ్గురికే ఇచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. న్యాయవాది కావాలనే మా కుటుంబానికి అన్యాయం చేస్తున్నాడని నా భర్త చనిపోయిన కనికరించకుండా నాకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వకుండా ముగ్గురే కాజేశారని, మా గదులను కూల్చివేయాలని మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చారని, ఈ రెండు గదులే మాకు జీవనాధారం అని కన్నీరు మున్నీరుగా బాధితురాలు లక్ష్మి విలపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్పందించి మాకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆత్మహత్య లే శరణ్యమని బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# నూతనకల్ మండల గ్రామ
# ఉప సర్పంచులు వీరే

**నూతనకల్ డిసెంబర్ 15( జనంసాక్షి)**
మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల ఉపసర్పంచుల వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత సోమవారం వెల్లడించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అలుగునూరు గ్రామానికి ఉపసర్పంచ్, గోరంట్ల వెంకన్న, బక్క హేమల తండా నేనావత్ సురేందర్ , బిక్కు మల్ల కు మద్దెల దనమ్మ , చిల్పకుంట్ల కు సామ సురేందర్ రెడ్డి , దర్శన పల్లికు గంట నాగమణి , కొత్త తండాకు భూక్య రమేష్ , లింగంపల్లి కి కారింగుల శేఖర్, మాచనపల్లికి బోల్క కొమరయ్య , మిర్యాలకు వేల్పుల స్వరూప , నూతనకల్ కి నాగం సరిత , పెద్ద నేమిల కు వల్లవల్ల నరేష్ , సోమ్లా తండా కు రమావత్ జ్యోతి , టీ క్యా తండ కు రమావత్ చిన్ని, తాళ్ల సింగారం కు మరికంటి అనసూయ , వెంకేపల్లికి పాల్వాయి నాగయ్య , ఎడవెల్లి కి దిండుగాల భూలక్ష్మి , ఎర్ర పహాడ్ కు మంగళపల్లి నారాయణ, ఎన్నికయ్యారని తెలిపారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీన సర్పంచులు, ఉపసర్పంచులు. వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు ఆధ్వర్యంలో కలిసిన నూతనంగా ఎన్నికైన వట్టి ఖమ్మంపహాడ్ సర్పంచ్ గోగుల ఈదయ్య, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి 9వ వార్డు అభ్యర్థి సిలువేరు శ్రీధర్ ఎన్నికల ప్రచారంలో మహిళలు, యువకులు, వార్డు ప్రజలతో కలిసి సోమవారం 9వ వార్డులో గెలుపే లక్ష్యంగా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ స్టూల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటున్నందున ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డిల సహకారంతో 9వ వార్డులో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలను నెరవేరుస్తానన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో 9వ వార్డు నుండి ప్రధాన రహదారుల వెంట భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం ముగించారు. వారివెంట మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# అమృత్ పథకం 2.0లో భాగంగా
# చెరువు అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలన

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో అమృత్ పథకం 2.0 లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల చెరువు అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ అమృత్ ఈ పథకం ద్వారా పట్టణాల్లో తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, చెరువులు%-%వాగుల పునరుజ్జీవనం, వర్షపు నీటి సేకరణ వంటి కీలక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందని ఈ "అమృత్ 2.0 " పథకం ద్వారా నేరేడుచర్ల మున్సిపాలిటీకి గతంలో 11 కోట్ల రూపాయలను మంచినీటి ట్యాంకుల కోసం కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం పాత నేరేడుచర్ల చెరువు కట్ట పునరుద్ధరణ మరియు సుందరీకరణ కోసం 3.14 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలుపుతూ , చెరువు కట్ట అభివృద్ధి పనులు నిష్పక్షపాతంగా మరియు వేగంగా జరగాలని, నక్కలగండి నుంచి చెరువు అలుగు వద్ద వరకు ఉన్న రోడ్డు మార్గాన్ని అలుగు మీద బ్రిడ్జి నిర్మించి జానలదిన్నె రోడ్డు వరకు పొడిగించాలని, అదేవిధంగా చెరువుకు



గల ప్రస్తుత రెండు తూములు నిర్మించి చాలా దశాబ్దాలు అయినందువల్ల ముందు కుంగిపోయి పొలాలకు నీరు ఆగిపోవచ్చని, అందువలన ఈ అభివృద్ధి పనులలో భాగంగా ఆ రెండు తూములను కూడా కొత్తగా నిర్మించాలని, చెరువు కట్టపై గల కట్ట మైసమ్మ తల్లి ఉన్న స్థలం వద్ద మరికొంత విశాలమైన స్థలం కేటాయించి పాత నేరేడుచర్ల, కమలానగర్ మరియు శివాజీ నగర్ గ్రామాల ప్రజా జనాభా కు అనుగుణంగా విశాలంగా నిర్మించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గంధం శావయ్య,సీనియర్ నాయకులు ఉరిమిళ్ళ రామ్మూర్తి, బూత్ అధ్యక్షులు ఎడవల్లి సైదిరెడ్డి, నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరుణగిరిలో క్రీస్తు జయంతి జూబ్లీ సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్యఅతిథి కేథలిక్ బిషప్ సగిలి ప్రకాష్




**ఖమ్మం రూరల్, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మండలం లోని కరుణగిరి స్థానిక కతోలిక లేటి విభాగం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫాదర్ కే జోసఫ్ ఆధ్వర్యంలో నాయుడుపేట కరుణగిరిలో జూబ్లీ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలనుఆలపించారు. అనంతరము కేకు కట్ చేసి అందరికీ పంచారు . శ్రీ సభ క్రైస్తవ సంఘములో గృహస్థులకు చాలా విలువ ఉన్నదని వారి ద్వారానే దేవుని యొక్క ప్రణాళిక నెరవేరుతుందని అన్నారు . శ్రీ సభ లో వారికి ఎంతో ప్రత్యేకమైన స్థానం వాటికన్ మహాసభ ఇచ్చినదని అన్నారు. కావున ఇకనుండి వారు ప్రతి అంశములోనూ ఎక్కడా తక్కువ కాకుండా వారికి ప్రాముఖ్యత స్థానం ఉందని ఫాదర్లు , గృహస్థ క్రైస్తవ నాయకులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్లు ఐసాక్ , కాకుమాను రాజు , సురేష్ , చిన్నపరెడ్డి , విజయ్ , టి శౌరి , క్రైస్తవ సంఘ నాయకులు ఎం ప్రసాద్ , కే ప్రసాద్ , సాల్మన్ , సుదర్శనం , మోహన్ రావు , జనార్దన్, వీరబాబు , జయరాజు, మోహన్ రావు, నాగరాజు , ప్రభాకర్ , బాలస్వామి, రామకృష్ణ , బాబురావు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు సర్పంచ్‌గా కుప్ప అమరేందర్ గౌడ్‌ను గెలిపించండి

## పున్నా కైలాష్ నేత పిలుపు




**గుర్రంపోడు డిసెంబర్ 15 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలు, స్థానిక సంస్థలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఉద్ఘాటించారు. సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రస్తావిస్తూ, గుర్రంపోడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుప్ప అమరేందర్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన స్థానిక ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలకు ఓటు వేయడం ద్వారా గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వ పథకాల వివరణ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతనంగా ఏర్పడిన 'ప్రజా ప్రభుత్వం' ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని పున్నా కైలాష్ నేత వివరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ (గృహ జ్యోతి), కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సీనియర్ నాయకులు జానారెడ్డి గారి సారథ్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, కుప్ప రాములు, చనమల జగదీశ్వర్ రెడ్డి, జాలచిన సత్తయ్య, షేక్ సయ్యద్ మియా, పగిళ్ల లాలయ్య, కుప్ప సురేందర్, రేపాక లింగయ్య, మండలి లింగయ్య, గాలి కొండల గౌడ్, మేడి వెంకన్న, వెలుగు రవి, సతీష్, ఎల్లేష్, తదితరులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇచ్చి చూడండి

**గుండాల, డిసెంబరు 15 (జనంసాక్షి)** గుండాల మండలంలోని గుండాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. సీపీఐ ఎం ఎల్ ప్రజా పంథా నుండి పోటీ చేస్తున్న ఈసం శంకరన్న టీడీపీ మద్దతుతో పోటీ చేస్తుండగా, బీజేపీ నుండి సోలం సతీష్ ఒంటరిగా పోటీకి నిల్చోగా, సిపిఐ ఏం ఎల్ న్యూడెమోక్రసీ నుండి కోరం సీతారాములు బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ వాంకుడోత్ బికోజి సీపీఐ మద్దతుతో పోటీ చేస్తున్నారు. జోరుగా ప్రచారం చేసిన పార్టీలు ఎవరికి వారే మాదే విజయం అన్నట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారం సమయం ముగియడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మరి ఓటర్లు ఎవరిని ఎన్నుకుంటారో తెలియడానికి బుధవారం సాయంత్రం వరకు వేచి చూడాల్సిందే.

# వైద్య చికిత్సల కోసం వసుధ ఆర్థిక చేయూత..

**భద్రాచలం డిసెంబర్ 15 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందజేసింది. బూర్గంపహాడ్ మండలం గౌతమీపురం కు చెందిన హుస్సేన్ బి, భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు తమకు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వారు ఇరువురికి ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు ను కోరారు. ఈ నేపథ్యంలో గౌతమి పురంకు చెందిన హుస్సేన్ బి కి పదివేల రూపాయలను భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు కు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మి కి రూ 5000 భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ అందజేశారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**మధిర, డిసెంబర్ 15 (జనంసాక్షి):** మధిర పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అమరజీవి, ఆంధ్ర రాష్ట్ర సాధించిన మాన్యులు, శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, మైలవరపు వీరభద్రం, మాధవరపు నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహనరావు, వల్లపోతుల ప్రసాద్, నేరెళ్ల శ్రీనివాసరావు, మాధవరపు రమేష్, సత్యనారాయణ, చక్రధర్, వేములపల్లి ప్రసాదు తదితర ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## 'బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వాదించండి : బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు లక్ష్మా నాయక్



**టేకులపల్లి, డిసెంబర్ 15 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు లక్ష్మా నాయక్ తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సులానగర్ గ్రామపంచాయతీ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆయన స్వగృహంలో పదిమంది వార్డు అభ్యర్థులతో విలేకరుల సమావేశంలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని, గ్రామ పంచాయతీ ప్రజల పక్షాన ప్రతి సమస్యను పరిష్కరించడానికి వెన్నంటూ ఉంటానని, గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను, పొలాలకు వెళ్లే రహదారులను, పరిశుభ్రతను, త్రాగునీటిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని, ఎంతోకాలంగా ముత్యాలమ్మ గుడి వరకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నందున కచ్చితంగా రోడ్డు నిర్మాణ పనులను చేపడతానని, గతంలో ఒకసారి సర్పంచ్ గా తను ఆశీర్వదించిన విధంగానే మరొకసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని, తనతోపాటు పార్టీ బరిలో పరుస్తున్న పదిమంది వార్డు అభ్యర్థులను కూడా ఘనంగా విజయం సాధించే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని సులానగర్ గ్రామపంచాయతీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మర్రిగూడ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కు జనం సాక్షి దినపత్రిక శుభాకాంక్షలు



**రాపోల్ యాదగిరి**
శివన్నగూడ సర్పంచ్ (కాంగ్రెస్ పార్టీ)



**వల్లంల సంతోష్ యాదవ్**
యరగండ్లపల్లి సర్పంచ్
(బిఆర్ఎస్ పార్టీ)



**లపంగి నర్సింహా**
రాంరెడ్డి పల్లి సర్పంచ్
(కాంగ్రెస్ పార్టీ)



**కోడల వెంకటరెడ్డి**
రాజంపేట సర్పంచ్
(కాంగ్రెస్ పార్టీ)



**వీరమళ్ల శిరీష లోకేష్ గౌడ్**
మర్రిగూడ సర్పంచ్ (స్వతంత్ర అభ్యర్థి)



**అయితగోని పద్మ వెంకటేష్ గౌడ్**
లెంకలపల్లి సర్పంచ్ (కాంగ్రెస్ పార్టీ)



**పందుల జయలక్ష్మి పాండు గౌడ్**
ఖుదాభక్ష్‌పల్లి సర్పంచ్ (కాంగ్రెస్ పార్టీ)



**ఆంబోతు సీతారాం నాయక్**
కొండూరు సర్పంచ్ (బిఆర్ఎస్ పార్టీ)



**పదం రవి**
మేటి చందాపురం సర్పంచ్
(కాంగ్రెస్ పార్టీ)



**గుణగంటి సంగీత నర్సింహా గౌడ్**
వెంకెపల్లి సర్పంచ్ (కాంగ్రెస్ పార్టీ)



**కమ్మ చిచ్చు వెంకటేష్**
తమ్మడపల్లి సర్పంచ్
(బిఆర్ఎస్ పార్టీ)



**రొక్కం భాస్కర్ రెడ్డి**
అజిలాపురం సర్పంచ్
(బిఆర్ఎస్ పార్టీ)




**కల్లెట్ల లింగయ్య**
కొట్టాల సర్పంచ్
( సిపిఐ పార్టీ)



**శిరసవాడ బిక్షమయ్య**
వట్టిపల్లి సర్పంచ్
(స్వతంత్ర అభ్యర్థి)



**నక్క రాములమ్మ**
సరంపేట సర్పంచ్
(స్వతంత్ర అభ్యర్థి)



**పందుల లక్ష్మమ్మ**
కొట్టాల సర్పంచ్
తిరగండ్లపల్లి సర్పంచ్ (కాంగ్రెస్ పార్టీ)



**విజయ. జి**
కమ్మగూడ సర్పంచ్
(కాంగ్రెస్ పార్టీ)



**జిల్లా అలివేలు**
దామెర భీమనపల్లి సర్పంచ్
(కాంగ్రెస్ పార్టీ)




## మాజీ మంత్రి హరీష్ రావును సన్మానించిన యరగండ్లపల్లి

# సర్పంచ్ సంతోష్ యాదవ్

**మర్రిగూడ, డిసెంబర్ 15 (జనం సాక్షి) :**

మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచులను హరీష్ రావు శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నూతన సర్పంచులకు, వార్డు సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మర్రిగూడ మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, సర్పంచులు రొక్కం భాస్కర్ రెడ్డి, కమ్మ చిచ్చు వెంకటేష్, ఆంబోతు తులసీరామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

